*Issued on 17-8-60*

**Volume · XI**
**No. 6**

**19th December, 1959**
**(Saturday)**

6 SE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

# OFFICIAL REPORT

**Part II —Proceedings other than Questions and Answers.**

## CONTENTS

| | Pages |
|---|---|
| Point of clarification re Certain remark about the Muslim Community published in 'Indian Express' | [265- ] |
| Message from the Council | |
| re The Andhra Pradesh Ancient and Historical Monuments and Archaeological Sites and Remains Bill, 1959. | [266- ] |
| Business of the House | [266- ] |
| Presentation of the Second Report of the Subordinate Legislation Committee | [267- ] |
| Government Bill | |
| The Hyderabad Housing Board (Andhra Pradesh Extension and Amendment, Bill, 1959- Withdrawn | [267-296] |

Note —* at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

# The Andhra Pradesh Legislative Assembly Debates

*(Part II—Proceedings other than Questions and Answers)*

OFFICIAL REPORT

---

**Thirtieth day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly**

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Saturday, the 19th December, 1959.*

The House met at Nine of the Clock.

*[Mr. Speaker in the Chair]*

## QUESTIONS AND ANSWERS

( SEE PART I. )

### *Point of Clarification re Certain remark about Muslim Community published in "Indian Express"*

*Mr. Speaker:* "Indian Express" లో ఒక విషయము తప్పు పడ్డది. వాళ్ళు misunderstand చేసుకున్నట్లు ఉన్నారు. ఆవేళ శ్రీమతి మాసుమా బేగంగారు "ముస్లిమ్సులో . కొంతమందిని Scheduled Castes క్రింద recognise చేస్తారా ?" అని అడిగారు.

The question was not whether the Muslim community was included in the backward community list. I never said that the Muslim Community was not included in the list of backward communities. I believe, generally they are also included in the backward communities just like-Christians, Muslims and others. I do not know about that. Whether the Muslim community is included as a whole among the backward communities or in the forward communities, I never said. So far as we know, there does not seem to be any distinction between other Muslims and Scheduled Caste Muslims and others. I never made that remark. The remark that Muslim community was a backward community or forward community should not be attributed to me. I am saying this lest they should misunderstand me.

## MESSAGE FROM THE COUNCIL

### re the Andhra Pradesh Ancient and Historical Monuments and Archaeological Sites and Remains Bill, 1959

*Mr. Speaker*: I have received the following message from the Hon. Chairman of the Legislative Council dated 18th December, 1959.

"In accordance with rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I transmit a copy of the Andhra Pradesh Ancient and Historical Monuments & Archaeological Sites and Remains Bill, 1959 (L.A. Bill No. 23 of 1959) as passed and agreed to by the Legislative Council on the 17th December 1959 without any amendment and signed by me."

## BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్ — శ్రీ నరసింహాప్పారావు గారు ఏదో సంఖ్యలగురించి information అడిగారు.

*నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖల మంత్రి (శ్రీ జె. వి. నరసింగరావు)*:— దాని విషయమై నాదగ్గర information లేదు. వారితో కూడ మనవిచేశాను వచ్చే session లో తీసుకుంటే బాగుంటుందని అన్నారు. Information లేకుండా నేను ఏదో గాలికబురుగా ఉన్నది, లేదు అని చెపితే బాగుండదు. నిన్న నేను telephone పైన కూడ information తెప్పించడానికి ప్రయత్నం చేశాను. అయినా లాభం లేకపోయింది. ఈ రోజు holiday. వారుకూడ ఒప్పుకున్నారు.

మిస్టర్ స్పీకర్ :—ఇంకొకటి కూడ చేయవచ్చు. మీకు information రాగానే వారికి వ్రాయండి.

*Sri J. V. Narasingarao* :—That I can do.

*శ్రీ పి. నరసింహాప్పారావు (పాలకొండ)*:— Next meeting లోనే యివ్వండి ఎందుచేతనంటే— నాకు తెలుస్తుందని people కు తెలియదు. మేము అడగనట్లుగా ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ :— తమకు తెలిస్తే paper లో publish చేయవచ్చు. వచ్చే session దాకా వేచి ఉండనక్కరలేదు. అడగడం మీ duty. Ministers కూడ చెపుతారు. ఎవరికోసం చెపుతారు? ప్రజలకోసమేగదా! కనుక మీకు తెలియగానే publish చేయవచ్చును. ఎట్లా అయినాసరే నాకేమి objection

## *PRESENTATION OF THE SECOND REPORT OF THE SUBORDINATE LEGISLATION COMMITTEE.*

*Sri R. Lakshminarasimham Dora (Tekkali)*.— Mr. Speaker, Sir I beg to present the Second Report of the Subordinate Legislation Committee.

*Mr. Speaker*. Report presented.

## *GOVERNMENT BILL*

### *The Hyderabad Housing Board (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959.*

*The Minister for Cooperation (Sri Mehdi Nawaz Jung)*: Mr. Speaker, Sir, I beg to move :

"That the Hyderabad Housing Board (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959, be read a first time."

Sir, this Bill is being introduced in conformity with the Government of India's policy with a view to promote the housing schemes and to afford facilities for extension of housing schemes and to constitute a body corporate to be able to take up the construction of houses on a large scale and with facilities to obtain money also from sources that may be available.

In the Statement of Objects and Reasons, this has been clearly explained. The Hyderabad Housing Board Act, 1956 (Hyderabad Act XLVI of 1956) provides for taking measures to deal with and satisfy the need of housing accommodation and for the establishment of a Board for that purpose. It extends to the Telangana area of this State and provision is made in section 1 (3) of the Act to bring the Act into force by a notification in the Gazette. There is no corresponding law in force in the Andhra area. With a view to remedy the shortage in housing accommodation, the Government of India have made necessary provision for the purpose in the Second Five-Year Plan and have desired that suitable agencies either in the shape of housing corporations or Boards should be set up to intensify and co-ordi-

nate the housing activities in the State It is therefore proposed to extend the Hyderabad Act XLVI of 1956 to the Andhra area also and to amend it in its application to the entire State of Andhra Pradesh.

This is a very progressive measure especially in view of the difficulties that are being experienced in regard to housing problems and the amendments that have been suggested by Government also give a complete form Therefore, Sir, I would suggest that this Bill may be considered in a very expeditious manner and passed today only.

The salient features of this Bill are as follows. The Housing Board will come up, consisting of 7 members including the Chairman: The Chairman and the members shall be appointed by the Government and their term of office will be for 3 years; they are eligible for reappointment; the Chairman may hold the post honorarily or may be taken on remuneration; the Board will have powers to initiate and take up execution of housing schemes, to acquire land, finalize acquisition proceedings by appointing a Tribunal and to raise loans.

With the formation of the Board, the C. I. B. in Hyderabad and the City Improvement Trust in Secunderabad will be abolished; and the new Housing Board will inherit all the assets and liabilities of these two institutions. There is provision in the Act for the transfer of officers taken from these institutions to the new Board or to Government service and vice versa; the Government have powers to exercise supervision and control over the Board, they have also powers to supersede the Board for any default and reconstitute it; they can also dissolve the Board. The present Bill is an amendment to the Hyderabad Housing Board Act, 1956 and seeks extension to the Andhra area.

**Sri G. Yellamanda Reddy (Kanigiri)*:-I request the hon. Minister to give us information on the functions of the previous Board in Hyderabad State because it was there in 1956. Before we discuss the amending Bill, we want to know its functions and the work done by the Board till now.

*Sri Mehdi Nawaz Jung* :—It is not in force, because of the reorganisation that has come in.

*Mr. Speaker* :—Motion moved.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి:— అధ్యక్షా, ఈ బిల్లు చాల ముఖ్యమైనది. ఒక corporate body వంటిది మన రాష్ట్రములో గృహ నిర్మాణ సౌకర్యమును కలుగజేయుటకు ఏర్పాటు చేయడమనేది చాల ముఖ్యమైన విషయం. 1956 సంవత్సరములో హైదరాబాదు రాష్ట్రములో యిటువంటిది ఏర్పడిందని, అయితే యీ బోర్డుకు సంబంధించిన కార్యక్రమమేదీ యింతవరకు జరగలేదని మంత్రిగారు తెలిపారు. ఇది చాలా విచారకరమైన విషయమని మనవిచేస్తున్నాను.

గృహ నిర్మాణ పథకం క్రింద కేంద్రం గాని, రాష్ట్రం గాని, యితర organisation గాని పూనుకుని గృహ నిర్మాణమును కొనసాగించుటకుగాను ద్వితీయ ప్రణాళికలో కొంత డబ్బును కేటాయిస్తున్నారు. దానిని సక్రమంగా ఖర్చుపెట్టవలసిన అవసరం ఎంతో వుంది. ఇటువంటి సమయంలో, బోర్డు యింతవరకు సమావేశమై తన విధులను కొంతవరకైనా నిర్వహించకపోవడం విచారకరమైన విషయమని మరొకసారి తెలుపుతున్నాను ఈ బోర్డు చాల ముఖ్యమైన functions కలిగివుంది. స్థిర, చరాస్థులను కలిగియుండడానికి అధికారం కలిగివుంది కొన్ని కోట్ల రూపాయిలు యీ బోర్డు తన అధీనమందుంచుకొని, గృహ నిర్మాణం కొరకు కంట్రాక్టులను తీసుకొనుటకు అధికారములను గలిగి వుంది. అంతేగాక, రాష్ట్రమంతట అమలులోనున్న Land Acquisition Act ప్రకారం land ను acquire చేసే orders అన్నీ local authorities గా చలామణి చేసే అధికారం బోర్డుకు యీ బిల్లుద్వారా మనం యిస్తున్నాం. దానిక్రింద అనేకమంది ఉద్యోగులను, కమిషనర్, అసిస్టెంటు కమిషనర్, యింజనీర్సు, ఓవర్‌సీర్సు మొదలైన వారిని నియమించు అధికారముకూడా యీ బోర్డు కలిగి వుంది. ఇతర సంస్థల నుండి అప్పులు తీసుకొనడానికి, ప్రభుత్వం యిచ్చే grants నేరుగా పొందడానికి యీ బిల్లు ద్వారా యింకా కొన్ని అవకాశాలు కలుగబోతున్నాయి. ఈ బోర్డు కొన్ని అతిముఖ్యమైన functions ను కలిగివున్నది. ఏవైనా buildings ను పనికిరావని బోర్డు భావించినచో వాటిని పడగొట్టుటకు, తిరిగి పునర్నిర్మించుటకు ఈ బోర్డు అధికారములను కలిగివున్నది.

మన ప్రభుత్వం ఇచ్చే గ్రాంటులు, కేంద్రప్రభుత్వం ఇచ్చే గ్రాంటులు; ఎవరైనా ఇచ్చే gifts కూడ యీ బోర్డువారు తీసుకోడానికి అవకాశం ఉన్నది. ఆ బోర్డుచేసే కార్యక్రమం గురించి గాని, బోర్డు గురించి మరేవిషయమై గాని మన సభ చర్చించడానికి అవకాశం లేకుండా కేవలం ప్రభుత్వానికీ బోర్డుకు మాత్రమే సంబంధం ఉంచుకోవడం సబబుకాదని నా అభిప్రాయం. ఆ బోర్డు

నిర్వహించే కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అనే విషయం చర్చించడానికి అసెంబ్లీకి అవకాశం, అధికారం ఉండాలి. Proportional representation పద్ధతిమీద యీ సభనుంచి 12 మందిని ఒక advisory committee గా వేయవలసిన అవసరం ఉన్నది ఈ కమిటీకి ఆ బోర్డువారు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో సలహాలివ్వడానికీ, చేసిన పనులను తనిఖీ చేయడానికీ అధికారం ఉండాలి. అంతే కాని, ఎక్కువ property, ఎక్కువ అధికారాలు కలిగిన కమిటీని కేవలం Independent Committee గా అట్టే పెట్టడం ఏమాత్రం కూడ సమంజసం కాదని నేను అభిప్రాయపడుతున్నాను ఆ బోర్డు వారి accounts కాని, statements కాని, తనఖీ చేసిన auditor's report కాని మన అసెంబ్లీలో చర్చించుటకు యీ బిల్లులో ఏమీ అవకాశం కల్పించలేదు. ఇది సమంజసం కాదని నా అభిప్రాయం. పెద్ద మొత్తములకు ఖర్చుపెట్టి పనులు చేసుకోడానికి యీ బోర్డుకు అధికారం ఉన్నది 15 లక్షల రూపాయల వరకు contracts ఇవ్వడానికి అధికారం ఉంది. ప్రభుత్వానికి 15 లక్షలు కాదు 60,70 లక్షల రూపాయల వరకు కూడ ఖర్చుచేయించడానికి అధికారం ఉన్నది. ఇంత పెద్ద మొత్తాలను ఖర్చుచేసి వ్యవహారాలు జరుపుతున్నప్పుడు అసెంబ్లీకి బాధ్యత లేకుండా కేవలం ప్రభుత్వానికే బాధ్యత వహించి ఉండడం సరైనదికాదని నేను భావిస్తున్నాను. ప్రభుత్వంలోని వివిధ డిపార్టుమెంటులు చేసే ఖర్చులకు సంబంధించిన రిపోర్టులు అసెంబ్లీకి సమర్పిస్తున్నారు. ఈ బోర్డు ఖర్చుచేసే డబ్బును గురించి account sheets గాని, audit report గాని అసెంబ్లీలోకి తప్పకుండా తీసుకురావలసిన అవసరం ఉన్నది. ఈ House ఆ వ్యవహారాలను consideration లోకి తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. Public property మీద అధికారం కలిగిన యీ బోర్డు జరిపే కార్యక్రమాలు అసెంబ్లీ పరిశీలించకుండా కేవలం ప్రభుత్వ డిపార్టుమెంటుకు వదలడం సమంజసం కాదు Account sheets, audit report... అన్నీ కూడ తప్పనిసరిగా అసెంబ్లీ ముందుకు రావలసిన అవసరం ఉన్నది. సభవారు చర్చించవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను

ఈ బోర్డువారు ఇళ్లుకట్టే సందర్భంలో నివసించడానికి ఇళ్ళులేకుండా ఉన్నటువంటి కూలీలకు, పేద కార్మికులకు, మధ్యతరగతి ప్రజలకు ఇండ్ల వసతిని సమకూర్చుటలో ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఇవ్వవలసిన అవసరం ఉన్నదని నేను మనవిచేస్తున్నాను. Co-operative system మీద గాని, మరో పద్ధతిమీద గాని కట్టే బిల్డింగులన్నీ ఉన్నత వర్గాలలోని వారికే చెందుతున్నాయి కాని, గ్రామసీమలలో ఉండడానికి కనీసం గుడిసెకూడ లేనటువంటి పేద వ్యవసాయ కార్మికులకు ఇండ్లవసతి దొరకుటలేదు. పట్టణాలలోని కార్మికులకు గాని, మధ్యతరగతి ప్రజలకు గాని ఏమాత్రం సౌకర్యం కలుగుటలేదు. పీడిత వర్గాలకు, కూలీలకు-మధ్యతరగతి ప్రజలకు ఇండ్లవసతి కలుగజేయడమనేది ఈ బోర్డువారు ప్రధాన కర్తవ్యంగా ఎంచుకోవాలి. ఈ బోర్డుకు ప్రభుత్వం కొంత grant ఇస్తున్నది.

పైగా, ఇది చరస్థిరాస్తులు కలిగి ఉంటుంది. అందువల్ల కనీసం పట్టణాలలోని కార్మిక వర్గానికైనా ఇండ్లు కట్టలేకపోతే ప్రభుత్వ ఉద్దేశం ఏమాత్రం నెరవేరదు. పంచవర్ష ప్రణాళికలలో కొంత డబ్బు దీనికొరకు కేటాయిస్తున్నాము. ఆ డబ్బును ఖర్చుపెట్టి ఆ బోర్డు కార్యక్రమాలను నెరవేటప్పుడు దానిపై మన అసెంబ్లీకి check చేసే అధికారం ఉండాలి. అందువల్ల Proportional Representation పద్ధతి ప్రకారం యీ సభనుంచి ఒక advisory committee ని వేయాలి. ఈ కమిటీకి ఎక్కువ అధికారాలు కావాలని నేను చెప్పడంలేదు. కాని, బోర్డు యొక్క function లో తగు సలహాలిచ్చేందుకు, ఆ వ్యవహారాలు చూచేందుకు వీలుగా ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ నేను ఇంతటితో విరమిస్తున్నాను.

*श्री रगनाथ राव वोलनवार (आदिलाबाद):-माननीय अध्यक्ष महोदय। जो बिल हाउस के सामने पेश हुआ है मैं समझता हूं कि उसका स्प्रिट (spirit) बहुत ही अच्छी है। क्योंकि हमारी आबादी दिन-ब-दिन बढ़ती जारही है। उसके साथ ही साथ हाउसिंग प्राबलम भी अहम होता जारहा है। और जिस तरह सरकार फुड प्रावलम के बारे में ध्यान दे रही है सरकार के सामने इस मसले को भी उतनी ही अहमियत हासिल होगई है। इस नुकते-नजर से इस कानून के तहत स्टेट लेवल पर एक हाउसिंग बोर्ड बनाने का विचार है। यह एक्ट १९५६ में बनाया गया था। लेकिन जैसा कि अभी मिनिस्टर साहब ने बताया इस एक्त के सबध में कोई खास काम नहीं होसका है। फिर भी मैं इस एक्ट को देखने के बाद ऐसा महसूस करता हूं कि हम बोर्ड को बहुत पावर्स दे रहे है। उसको मकानात के लिये जमीन एक्वायर (acquire) करने लैन्ड एकविजिशन (land acquisition) का काम करता है टाउन प्लेनिंग (town planning) और माडल सिटीज (model cities) के लिये जो चीजें जरूरी हैं उन सब के बारे मे पावर्स (powers) दिये गये हैं। यहा तक कि उसका काम एग्रिमेंट लोन्स (agreement loans) के तहत लोगो से लोन लेकर अपना एक फंड (fund) भी स्थापित करना है। यह भी अधिकार दिया गया है कि आबादी में जो भी रोडस् (roads) होते है उनको म्युनिसपाल्टीज और टाउन कमेटीज से कनसल्ट (consult) न करके ले लिया जाये। यह अधिकार बहुत ज्यादा हैं। इसके लिये एक नामिनेटेड बोर्ड (nominated board) बनाने का सेकशन इस बिल मे रखा गया है। मैं कहूंगा कि इसकी बजाये एक परमनेंट चेरमन (permanent chairman) को रखते हुये लेजिसलेचर के दोनों हाउसेस से एलेकटेड एथारिटीज या रिप्रेजेनटेटिवज को रखा जाना मुनासिब होता। और आज मकानात की जो कठनाइयां हैं उनको देखते हुये उनका कोआप्रेशन हासिल किया जाता तो इस समस्या का आसानी और उम्दगी से हल होना मुमकिन था। और इस से लेन्ड

एकविजिशन मे जो दिक्कते पेश आती है वह किसी हद तक कम होसकती थी। मै देखता हू कि इस स्कीम के तहत गवर्नमेंट लेवल पर गवर्नमेंट इम्पलाईज के लिये स्कीम है। इसके लिये स्टेट इनशोरेन्स कारपोरेशन से लोन भी मिलता है। हाउसिग स्कीम और कोआप्रिटिव हाउसिंग सूसाइटीज और लोकल बाडीज के लोन से मकानात बनाने की स्कीम्स भी इसके तहत आजाती है। इन सब बातो को सामने रखे तो जो मुशकिलात है मै वह आपके सामने रखना चाहता हू। बोर्ड को किसी एरिया मे वहा की लोकल बाडी एपाइंट करने का अधिकार है। इस लेहाज से आदिलाबाद और दूसरे डिसट्रिक्टस लेवल पर कुछ डिसट्रिक्ट कमेटीज बनने मे आयी. वह कमेटी बनने के बाद आज दो ढाई साल का समय हो चुका है। लेकिन आजतक उसकी एक मीटिग भी नही हुई। वहा जो काम होता है उसका सुपरविजन (supervission) करना और मकानात बनने के बाद उनको ठीक ढग से एलाट (allot) करना यह सब कमेटी के एखतियारात है। उसके बावजूद भी वहा इस तरह का कोई सुपरविजन नही हो रहा है और कमेटी न बनने की वजह से कई मुशकेलात पेश आरही है। ऐसा न होना चाहीये। मै यह कहूगा कि अगर वहा कोई जिम्मेदार रिप्रेजेनटेटिव रहे तो काम ठीक ढग से चलसकेगा। इसके अलावा मकानात भी साइनटिफिक पाईन्ट आफ विव (scientfic point of view) से बनाने की सख्त जरूरत है। इन नुकते-नजर से यह बिल बहुत ही अच्छा है। मै यही कहुगा कि इसमे जो कुछ भी कमजोरिया है उन्हें निकाल देना चाहिये। और इसमे पब्लिक रिप्रेजेनटेटिव्ज को रखने की गुनजाईश निकालना चाहिये। यदि इस तरह के अमेंडमेंट इस बिल मे कर दिये जाये तो ठीक रहेगा।

*శ్రీ ఎస్. వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం-రిజర్వుడు):-అధ్యక్షా, ఈ బిల్లు పై ఒకటి రెండు విషయాలు మాత్రమే ప్రభుత్వానికి తెలియజేయాలి అనుకుంటున్నాను. ఈ బిల్లు మంచిది. దానిని ప్రవేశపెట్టినందుకు మంత్రిగారిని అభినందించవలసి ఉన్నది. ఆలస్యమైనా ఇప్పటికైనా తీసుకురావడం మంచిదే. బిలులో ఉన్న కొన్ని ఇబ్బందులను తొలగించడానికి రూల్సులోనైనా కొన్ని ఏర్పాట్లు చేసినట్లయితే అసలు బిల్లును తీసుకువచ్చిన ఆశయం నెరవేరడానికి ఉపయోగపడుతుంది అంతేకాని శాసనం చేసినంత మాత్రం చేతనే ఆశయం నెరవేరదు. ఈ విషయం దృష్టిలో పెట్టుకుని ఈ చట్టాన్ని అమలు చేయడంలో వచ్చే అవరోధాలను తొలగించడానికి రూల్సులో నిర్దిష్టమైన ఏర్పాట్లు చేయవలసి ఉంటుంది. ఇండ్ల సమస్య శాసనసభలో అనేకసార్లు మన ముందుకు వచ్చింది. అనేకచోట్ల, ముఖ్యంగా మునిసిపల్ ఏరియాలలో, పందులు మాత్రమే ఉండడానికి వీలైన గుడిసెలలోను అరుగుల మీద, రోడ్ల ప్రక్కన నికృష్టమైన జీవితం గడిపేవారనేకమంది ఉన్నారు. వర్షము వచ్చినా ఎండకాసినా చెట్లక్రింద బాధపడే వారి సంగతి కూడ మనకు

తెలుసును. ఇటువంటి అనారోగ్య వాతావరణంలో వారు జీవిస్తూ ఉండడంవల్ల వారికి కలరావంటి అంటువ్యాధులు రావడం, పట్టణమంతా అవి విస్తృతం కావడం కూడా మనం ఎరిగి ఉన్నదే. ఆంధ్రప్రాంతంలో Slum Clearance Act అని ఒక చట్టం చేశారు. చట్టం చేసినా దానిని గురించి ఎక్కువగా కృషి జరిగినట్లు నాకు కనిపించడంలేదు. ఇతర జిల్లాలలో ఏమైనా ప్రారంభించారేమో! ప్రతి మునిసిపల్ ఏరియాను ఈ చట్టం క్రింద తీసుకొని స్లమ్స్ బాగుచేస్తేనే పట్టణ ఆరోగ్యం కూడా బాగుపడడానికి వీలుంటుంది. ఎక్కడనుంచి అమలుచేయాలనే ప్రశ్నవేస్తే, చాల అనారోగ్యంగా ఉన్న ప్రదేశాలనుంచి ప్రారంభించాలని మనవిచేస్తున్నాను. బిల్లులో కొన్ని ప్రతిబంధకాలు కనిపిస్తున్నాయి. ఏ ప్రణాళిక అమలుజరగాలన్నా Director of Town Planning ఆఫీసునుంచి కాగితాలు కదలకుండా వున్నాయి సిబ్బంది కొరతగా ఉండడంవల్లనో ఏకారణంచేత ఆలస్యమవుతున్నదో చూడవలసి ఉంది మునిసిపల్ ప్రాంతంలోను మునిసిపాలిటీలలోను Town Planning లో మున్న కష్టాలను తెలుసుకొని కార్యక్రమాలను expedite చేయడానికి ప్రయత్నం చేయాలి. ఈ సందర్భంలోనే Land Acquisition Act ను సవరించాలని పదేపదే ప్రభుత్వ దృష్టికి మేము తీసుకువస్తున్నాము ఇండ్ల స్థలాలకు సంబంధించిన పని త్వరగా తెమలాలంటే Land Acquisition Act అడ్డం వస్తోంది. అందులో ఉండే ప్రొసీజరువల్ల చాల ఆలస్యం జరుగుతోంది. Land Acquisition Act కు సవరణ తీసుకువస్తామని ప్రభుత్వం అనేకసార్లు హామీ ఇచ్చారు. కాని ఇంతవరకు సవరణ జరుగలేదు Land Acquisition కు సంబంధించిన విషయం ఏది వచ్చినా సంవత్సరాల పర్యంతం జరుగుతున్నది. ఈ చట్టాన్ని తక్షణం సవరణచేస్తేనే ఏ స్కీమునైనా త్వరితగతిని అమలు చేయగలము. బిల్లులో బోర్డుకు ఇవ్వబడిన అధికారాలు చూస్తే చాలా అసాధారణంగా వున్నాయి. బోర్డుకు సలహాలివ్వడానికి వీలుగా ఒక Advisory Committee ని ఏర్పాటు చేసినట్లయితే ఆ కమిటీవారి సలహాలు తీసుకుని బోర్డుపని చేయడానికి వీలుంటుందేమో గమనించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బోర్డుకిచ్చిన అధికారాలు అపరిమితంగా వున్నాయి. వాటిని దుర్వినియోగం చేయకుండా రూల్సులో కట్టుదిట్టం చేయాలని కోరుతున్నాను. ఎక్కడైనా కొన్ని ఇండ్లు పడగొట్టవలసి ఉంటే పడగొట్టి క్రొత్తవి కట్టాలనే స్కీము ఉన్నది. అది కూడ ఈ బిల్లులోనే తీసుకోబడింది. ఇండ్లు పడగొట్టేటప్పుడు అందులో నివశిస్తున్నవారికి ప్రత్యామ్నాయంగా వసతి చూపించిన పిమ్మటే ఇండ్లు పడగొడితే బాగుంటుందని, చట్టం అధికారమిచ్చింది కదా అని ప్రత్యామ్నాయంగా వసతి చూపించకుండా ఇండ్లు పడగొడితే ఇబ్బంది పడతారని మనవిచేస్తున్నాను. ఈ విషయాన్ని కూడ గమనించాలని కోరుతున్నాను. ఈ స్కీము అమలులోనికి రావాలంటే గెజెట్‌లో నోటిఫై చేస్తే చాలును అన్నారు. ఎంతలోగా ప్రకటిస్తారనేది ప్రభుత్వ ఇష్టానుసారం జరుగుతుంది. అట్లా కాకుండా సంవత్సరానికి ఇన్ని జిల్లాలలో ప్రారంభిస్తాము, కనీసం రెండు, మూడు జిల్లాలలోనైనా ప్రారంభిస్తాము అని చెబితే బాగుంటుంది. కనీసం జిల్లా ముఖ్య పట్టణాలు, మునిసిపల్ ఏరియాలలో

నైనా ఈ స్కీమును అమలు పరిస్తే అభివృద్ధిని సాధించడానికి వీలవుతుంది పెద్ద పట్టణాలలో ఎక్కడో ఒకటి, రెండు చోట్ల పెట్టడంతో తృప్తిచెందకుండా జిల్లాలకు కూడా విస్తరించే కార్యక్రమాన్ని అవలంబించాలి. వివిధశాఖల మధ్య కోఆర్డినేషన్ కూడ అవసరం ఉన్నది. మునిసిపాలిటి, బోర్డు, కలెక్టరు Town planning-వీరి మధ్య కాగితాలు పంపించుకుంటూ ఆలస్యం చేసుకునే బదులు ఈ శాఖలన్నింటికి సంబంధించిన ఒక కమిటీని వేసుకుని ఆ కమిటీ సమావేశంలో ఏవైనా references వుంటే అక్కడే పరిష్కరించుకోడానికి పూనుకుంటే ఆలస్యం తగ్గడానికి వీలవుతుంది. వీటిని కోఆర్డినేషన్ కమిటీలనే పేరుతో ఏర్పాటు చేయవచ్చును. ఈ విధమైన కమిటీలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఇండ్ల నిర్మాణానికై కేంద్ర ప్రభుత్వంనుంచి మనకు కొంత సహాయం వస్తుంది కాని అది ఆలస్యంగా రావడంవల్ల—ఎప్పుడో ఏ మార్చి నెలలోనో రావడంవల్ల – ఆ డబ్బుకు సంబంధించి స్కీములు తయారు చేసుకోలేక పోతున్నాము. గతసారి మంత్రిగారు ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ కేంద్రం ఇచ్చిన డబ్బులో నాలుగవ భాగం కూడ ఖర్చు పెట్టలేక పోయామని చెప్పారు. Middle Income Group Houses కు, low income group houses కు కేంద్రంనుంచి వచ్చే సహాయం ఆలస్యం కావడం, మనం ఉపయోగించుకోలేక పోవడం, lapse కావడం జరుగుతోంది. కేంద్రంనుంచి తొందరగా ఉత్తర్వులు తెప్పించుకుని ఇచ్చే సహాయాన్ని సకాలంలో ఉపయోగించుకుని lapse కాకుండా శ్రద్ధ తీసుకోవలసి ఉన్నది. నా సూచనలను దృష్టిలో పెట్టుకుని, రూల్సులో నిర్దిష్టమైన వైఖరి అవలంబించి, ఈ స్కీమును అభివృద్ధి చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):— అధ్యక్షా, ఈ బిల్లు ప్రాతిపదికగా బాగా ఉందని చెప్పాలి. ఇదివరకంతా మదరాసు రాష్ట్రం బిల్లులను తెలంగాణాకు extend చేస్తున్నాం. ఇది తెలంగాణా ప్రాంతముది, ఆంధ్రప్రదేశ్ మొత్తం అనువర్తింపచేయడం సంతోషకరమైన feature. "ఈ బిల్లు as it is గా అమలు జరుగలేదు. కనుక కష్టాలు ఏమివచ్చినవో తెలియదు. ఇది కాగితం మీద మాత్రమే ఉంది 1956 వ సంవత్సరం అక్టోరులో pass అయినది. నవంబరులో విశాలాంధ్ర వచ్చింది. అంతటితో మూలపడిపోయింది. మొత్తం విశాలాంధ్రకు అమలు జరుగలేదు" అని మంత్రిగారు చెప్పారు. ఈ బిల్లులోని విశేషములు యివి. 21వ సెక్షను యీ విధముగా ఉన్నది.

"Subject to the provisions of this Act and subject to the control of the Government, the Board may incur expenditure and undertake works for the framing and execution of such housing schemes as it may consider necessary from time to time, or as may be entrusted to it by the Government."

గవర్నమెంటు ఏఏ పనులను అప్పచెబుతుందో వాటిని మాత్రమే చేస్తుంది. గవర్నమెంటు కట్టే బిల్డింగ్సు కూడ దీనికి యిస్తుందేమోనని నాకు అనుమానం వేస్తుంది. ఆంధ్ర ప్రాంతములో Housing Schemes చాల దురదృష్టకరమైన ఘట్టంలో ఉన్నాయని చెప్పారు కోఆపరేటివ్ సొసైటీస్ తీసుకువస్తున్నాయి. కాని అవి పెద్ద ధనవంతులకే మరి రెండు ఇళ్లు సంపాదించి పెట్టడానికి ఉపయోగపడుతున్నాయి తప్పితే సామాన్య జనానికి ఇళ్ళకు మాత్రం యేమీ సహాయం చేయలేదు. Low income group లో ఉన్నవారికి ఉపయోగపడడం లేదు. బస్తీలలో కట్టినవి చూడండి. మదరాసులో గాంధీనగర్, గుంటూరులో పట్టాభినగర్, ఏలూరులో అశోకనగర్ కట్టారు. ఇవన్నీ పెద్ద పెద్ద భవనాలుగా తయారయినవిగాని చిన్నవాళ్ళకు ఉపయోగంగా లేవని చెబుతున్నారు. ఈ మొత్తం స్కీము చిన్నవాళ్ళకు ఉపయోగపడకపోతే దీనివల్ల ఉపయోగం లేదు. అయితే యీ బోర్డు అచ్చం దానికోసమే ఉద్దేశించినట్లుగా కనబడదు. దానిని గురించి 22వ సెక్షనులో యీ విధముగా ఉన్నది.

"Notwithstanding anything contained in any other law for the time being in force, a housing scheme may provide for all any of the following matters, namely :

(a) the acquisition by purchase, exchange or otherwise of any property necessary for or affected by the execution of the scheme,

(b) the laying or relaying out of any land comprised in the scheme;

(c) the distribution or redistribution of sites belonging to owners of property comprised in the scheme ;

(d) the closure or demolition of dwellings or portions of dwellings unfit for human habitation;

(e) the demolition of obstructive buildings or portions of buildings;

(f) the construction and reconstruction of buildings, their maintenance and preservation;

(g) the sale (including on hire purchase system), letting or exchange of any property comprised in the scheme;

(h) the construction and alteration of streets and back lanes;

(i) provision of the draining, water-supply and lighting of the area included in the scheme,

(j) the provision of parks, play-fields and open spaces for the benefit of any area comprised in the scheme or any adjoining area and the enlargement of existing parks, play-fields, open spaces and approaches, ఇది నేను క్రిందటి తడవ non-official resolution గా తెస్తే ప్రభుత్వం ఆలోచిస్తాం అన్నారు.

(k) the provision of sanitary arrangements required for the area comprised in the scheme, including the conservation and prevention of any injury or contamination to rivers or other sources and means of water-supply ;

(l) the provision of accommodation for any class of inhabitants ;

(m) the advance of money for the purposes of the scheme;

(n) the provision of facilities for communication and transport;

(o) the collection of such information and statistics as may be necessary for the purposes of this Act;

(p) any other matter for which, in the opinion of the Government, it is expedient to make provision with a view to provide housing accommodation and to the improvement or development of any area comprised in the scheme or any adjoining area or for the general efficiency of the scheme.

దీనిలో యితరులు భవనాలు కట్టుకుంటే డబ్బు యివ్వవచ్చునని అగపడుతున్నది. The provision of facilities for communications and transport : వీళ్ళకు కావలసిన మోటారు బస్సులు వగైరాలు ఏర్పాటు చేసేది కూడా వస్తుంది.

"The collection of such information and statistics as may be necessary for the purposes of this Act ; and any other matter for which, in the opinion of the Government, it is expedient to make provision with a view to provide housing accommodation and to the improvement or development of any area."

ఇది కాకుండా యింతకన్న చాలా విస్తృతమైన అధికారం 37వ సెక్షనులో అగపడుతుంది, ఇంతవరకు buildings వగైరాలు ఏర్పాటుచేయడం వరకే ఉంది. 37వ సెక్షనులో major issues లోనే వాళ్లు enter అవుతున్నట్లు తెలుస్తుంది

"It shall be the duty of the Board to take measures with a view to expediting and cheapening construction of buildings and the Board may for that purpose do all things for .

(a) unification, simplification and standardisation of building materials;

(b) encouraging prefabrication and mass production of house components;

(c) organising or undertaking the production of building materials required for the housing schemes;

(d) encouraging research for discovering cheap building materials and evolving new methods of economic construction,

(e) securing a steady and sufficient supply of workmen trained in the work of construction of buildings."

ఇది మొత్తం చూస్తే Housing కి సంబంధించిన Ministry అంతా దీనిలో వస్తుంది Engineering కి సంబంధించిన పరిస్థితులన్నీ వస్తాయి. Housing Industry కి సంబంధించిన పరిణామాలన్నీ దానిలో రావాలి, ఇంత vast scope తో ఇది working లో ఉంటుంది. స్వతంత్రము సంపాదించి సోషలిజములో నడుస్తూ planning ప్రధానంగా పెట్టుకున్న యితర దేశాలు కూడ inhabitation కు ఇండ్ల అవసరం గుర్తించి యింకా ఇండ్ల సమస్య గురించి ఆలోచిస్తూ ఉండగా ఆ ఆలోచనకన్న ముందుకు బయలుదేరడం చాల అభినందనీయము. అయితే ఈ బోర్డుకు వచ్చే ఆదాయము దీనికి తగ్గట్టుగా ఉందో లేదో బోధపడడము లేదు దీనికి సంబంధించి 58వ సెక్షనులో యీవిధముగా ఉంది.

"(1) The Board shall have its own fund.

(2) The Board may accept grants, subventions, donations and gifts from the Central Government or State Government or a local authority or any individual or body,

whether incorporated or not, for all or any of the purposes of this Act.

(3) The Government shall, every year, make a grant to the Board of a sum equivalent to the administrative expenses of the Board.

(4) All moneys received by or on behalf of the Board by virtue of this Act, all proceeds of land or any other kind of property sold by the Board, all rents, betterment charges and all interest, profits and other moneys accruing to the Board shall constitute the fund of the Board

(5) Except as otherwise directed by the Government all moneys and receipts specified in the foregoing provisions and forming part of the fund of the Board shall be deposited in the Hyderabad State Bank or in any Scheduled Bank or invested in such securities as may be approved by the Government."

దీనికి రెండు విధములుగా ఆదాయము వస్తుంది. బోర్డు అనుదిన వ్యవహార రీత్యా అయ్యే ఖర్చంతా గవర్నమెంటు subvention క్రింద యిస్తుంది. కేంద్ర ప్రభుత్వము, స్థానిక ప్రభుత్వము యిచ్చే గ్రాంటులు buildings కు సంబంధించినవి. అవి రెండు భాగాలుగా ఉన్నాయి. ఒకటి స్థానిక ప్రభుత్వం స్వంత భవనాలకు సంబంధించినది. రెండవది ప్రజానీకానికి కావలసిన subventions ఇవి కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వానికి యిస్తుంది. హరిజనుల కాలనీ, కోఆపరేటివ్ కాలనీ కట్టాలన్నారు Low Income Group వారికి కాలనీ కట్టాలన్నారు. రు./500 లు ఆదాయం వచ్చే I C S. ఆఫీసర్లు యిండ్లు లేకుండా యిబ్బంది పడుతున్నారు కాబట్టి వాళ్ళకు కావలసిన కొంత డబ్బు యిస్తామన్నారు. అది కట్టడానికి వీరి చేతికి వస్తుందా? వారందరూ కట్టుకున్న తరువాత వేరే గవర్నమెంటు ఇస్తుందా? అది యీ బిల్లు objects లో నిర్వచించబడలేదు. గవర్నమెంటు నిర్ణయించిన స్కీములను వీరికి పంపి, తగినంత డబ్బు యిస్తే వీరు అమలు జరుపుతారు. ఇంకొక ఆదాయముంది. 41 వ సెక్షను ప్రకారం betterment tax వేయడానికి అధికారముంది.

"When by the making of a housing scheme any land in the area comprised in the scheme will in the opinion of the Board be increased in value, the Board in framing the scheme may declare that betterment charges shall be payable by the owner of the land or any person having an interest therein in respect of the increase in value of the land from the execution of the scheme.

(2) Such increase in value shall be the amount by which the value of the land on the completion of the execution of the scheme estimated as if the land were clear of the buildings exceeds the value of the land prior to the execution of the scheme estimated in like manner and the betterment charges shall not exceed one half of such increase in value."

అని అన్నారు. ఒక స్థలంలో ఒక ఇల్లు కడితే దానికైన ఖర్చులన్నీ లెక్కలు కడితే ఆ స్థలం ఖరీదు సగానికన్న ఎక్కువ చేయకూడదన్నారు అయితే ఎవరు నిర్ణయిస్తారు ?

"Such betterment charges shall also be leviable in respect of any land not comprised in the scheme but adjacent to the area comprised in the scheme."

యీ రూల్సు ప్రకారంగా బోర్డుకే సర్వాధికారాలున్నాయి. ఒక పొలంమీద betterment tax వేయడానికి అవకాశం యిచ్చినప్పుడు దానిని నిర్ణయించేది శాసనసభ అయినది. కాని భవనాలు కట్టడంవలన వేయవలసిన betterment tax ను నిర్ణయించగలిగింది కమిటీ మాత్రమే అవుతుంది. అందువల్ల శాసనసభ అధికారం, executive అధికారం, గవర్నమెంటు డిపార్టుమెంటుల అధికారం యీ మూడూ బోర్డుకివ్వబడినవి. అనగా statutory, executive and functional అధికారాలు మూడూ బోర్డుకు యిస్తున్నారు. ఇవి చూస్తే బోర్డుకి చాలా గొప్ప all-pervading powers ఉన్నట్లు అగపడుతుంది. ఈ బోర్డు constitution ఏవిధముగా వస్తుందో ఆలోచిస్తే ఆశ్చర్యముగా అగపడుతుంది

"The Board shall consist of a Chairman and such number of other members, subject to a maximum of 6 and a minimum of 4, as may be appointed by the Government,

Any member of the Board may at any time resign his office by submitting his resignation to the Government;

Provided that the resignation shall not take effect until it is accepted."

ఇది ప్రధానముగా వున్నటువంటిది. వీటిని ఆలోచిస్తే, ఆ పవర్సు అన్నీ Nominated Board కి యివ్వవచ్చునా అనేది మొట్టమొదటి సమస్య. ఈ అక్టు ఇంతవరకు ఎక్కడా అమలు జరుగలేదు. మొత్తము అధికారాలన్నీ కూడా subsidiary legislation కాకుండా main legislation కు సంబంధించినది.

